



స్వామివారి సేవలో భక్తులు



వికారాబాద్: కొత్తగడి సమీపంలో రోడ్డుపై పడ్డ చెట్టు

ఈదురుగాలుల బీభత్సం

విరిగిన చెట్లు, నేలకొరిగిన హోర్డింగ్‌లు

తడిసిన ధాన్యం, పిడుగుపాటుకు గేదె మృతి

మమ్మదాన్‌పల్లి సమీపంలో రైల్వేట్రాక్‌పై విరిగిపడిన చెట్లు

వికారాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ జిల్లాలో సోమవారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురుగాలులతో వడగండ్ల వాన కురువడంతో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. పరిగిలో అత్యధికంగా 22.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగు పడి గేదె మృతి చెందింది. దోమలో 20.0 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. వర్షానికి రకొండ గ్రామంలో వరి ధాన్యం తడిసింది. తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్, పరిగిలో పిడుగు పడింది. వికారాబాద్ నుంచి సదాశివపేటకు వెళ్లే మెయిన్ రోడ్డుపై కొత్తగడి శివారులో, దోమ-పాలేపల్లి మార్గంలో రోడ్డుపైన భారీ వృక్షాలు విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలుల ప్రభావానికి మామిడి కాయలు నేలరాలాయి. వికారాబాద్, ధారూరు, పరిగి, బొంరాస్‌పేట్, దోమ, పూడూరు, కోట్‌పల్లి మండలాల్లో వర్షం కురిసింది. దోమ మండలం, రాకొండలో ఈదురుగాలులతో కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయింది. నవాబ్‌పేట మండలం, మమ్మదాన్‌పల్లి సమీపంలో భారీ చెట్టు విరిగి రైల్వే ట్రాక్‌పై పడ్డాయి. గమనించిన రైతులు వెంటనే ఈ సమాచారాన్ని రైల్వే అధికారులకు చేరవేయడంతో వారు అప్రమత్తమై పట్టాలపై నుంచి చెట్టు తొలగించేలా చర్యలు తీసుకోవడం వల్ల పెనుప్రమాదం తప్పింది.



పరిగిలో పిడుగుపాటుకు మృతిచెందిన గేదె

మన్నెగూడలో 13.5మి.మీ వర్షపాతం

పూడూర్ మండలం మన్నేగూడలో 13.5 మిల్లీమీటర్లు, బొంరాస్‌పేటలో 10.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రంగారెడ్డి జిల్లా కేశంపేటలో 10.0 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. శంకర్‌పల్లి మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి హోర్డింగ్ నేలకొరిగింది. కౌకుంట్ల చిట్టపల్లి సమీపంలో హైవేపై ఏళ్ల నాటి మర్రి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రోడ్డుపై వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి.

అకాల వర్షాలు రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయి. భారీ ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వానలు అన్నదాతల కంటిమీద కునుకు లేకుండా చేశాయి. పంట చేతికందే దశలో కురిసిన ఈ వర్షాలు తీరని ఆవేదనను మిగిల్చాయి. గత రెండు నెలల కాలంలో అప్పుడప్పుడు కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 950 ఎకరాల్లో పలు పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాప్తంగా 790 ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం చేకూరగా, 160 ఎకరాల్లో మామిడి, బొప్పాయి, అరటి తోటలకు, కూరగాయలు, పూల తోటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు గుర్తించారు.



దోమ మండలం దిర్సంపల్లిలో రాలిన మామిడి కాయలు

అకాల వర్షం..

తీరని నష్టం

రైతులకు కడగండ్లు మిగిల్చిన వడగండ్లు

- వందల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- నేలరాలిన మామిడి, నేలకొరిగిన అరటి
- ధ్వంసమైన ఉల్లి, టమాట, క్యాబేజీ, కాలీఫ్లవర్ తోటలు
- 950 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు గుర్తింపు
- ఆదుకోవాలంటున్న అన్నదాతలు

వికారాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మోమిన్‌పేట మండలంలో ఉల్లి, క్యాబేజీ, కాలీఫ్లవర్, టమాట, పూడూరు మండలంలో మొక్కజొన్న, టమాట, దుద్యాల మండలంలో వరి పంటలకు నష్టం వాటిల్లింది. మర్పల్లి మండలంలో జొన్న, ఉల్లి, మొక్కజొన్న, టమాట, పొద్దు తిరుగుడు, మామిడి, నవాబ్‌పేట మండలంలో జొన్న, మినుము, క్యారెట్, క్యాబేజీ తదితర పంటలకు నష్టం జరిగింది. మార్చి నెలలో కురిసిన వర్షాలకు జిల్లాలో 478 మంది రైతులకు సంబంధించిన 364.16 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దుద్యాల్ మండలంలో 123 మంది రైతులకు చెందిన 46.09 ఎకరాలు, నవాబ్‌పేట మండలంలో 37 మంది రైతులకు సంబంధించిన 38.01 ఎకరాలు, పూడూరు మండలంలో 47 మంది రైతులకు చెందిన 62.36 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. మర్పల్లి మండలంలో 154 మంది రైతులకు సంబంధించిన 106.15 ఎకరాలు, మోమిన్‌పేట మండలంలో 117 మంది రైతులకు చెందిన 112.15 ఎకరాల్లో పంటలు వర్షార్పణమయ్యాయి. దుద్యాల మండలంలో చిల్ముల్ మైల్వార్, కుదురిమల్ల, మర్పల్లి మండలంలో

మిగతా 8వ పేజీలో...



ఈదురుగాలులకు నేలకూలిన అరటి చెట్లు(ఫైల్)

వడ్లన్నీ నేలరాలాయి



అయిదెకరాల్లో వరి సాగు చేశాను. రెండు రోజుల్లో పంట కోయడానికి సిద్ధమవుతున్న సమయంలో వడగండ్ల వాన కురవడంతో అపార నష్టం కలిగింది. సగానికిపైగా వడ్లు నేల రాలాయి. ఎకరాకు రూ.25 వేలకు పైగా పెట్టుబడి పెట్టాను. ఈసారి పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి కనిపించడం లేదు.

-గొల్ల నర్సిములు యాదవ్, చిల్ముల్ మైలారం, దుద్యాల

వైభవంగా రుద్రాభిషేకం

కీసరగుట్టలోని శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామికి సోమవారం శ్రీ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

-కీసర, ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి)



హారతి ఇస్తున్న అర్చకుడు

నేడే ఇంటర్ ఫలితాలు!

వికారాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు నేడు ప్రకటించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫలితాలు వెల్లడించనున్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 16,439 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో జనరల్ విభాగం విద్యార్థులు 13,569 మంది ఉండగా, ఒకేషనల్ విభాగం విద్యార్థులు 2,870 మంది ఉన్నారు. గతేడాది సెకెండియర్ జనరల్ విభాగంలో 61.42 శాతం ఉత్తీర్ణత సాధించి 27వ స్థానంలో నిలువగా, ఫస్టియర్‌లో 53.11 శాతంతో 22వ స్థానంలో నిలిచింది. అదే సెకెండియర్ ఒకేషనల్ విభాగంలో 67.55 శాతంతో 14వ స్థానంలో నిలువగా, ఫస్టియర్‌లో 52.85 శాతంతో 17వ స్థానంలో నిలిచింది. గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి మంచి ఫలితాలు వస్తాయన్న ధీమాతో ఇంటర్ విద్యా శాఖ అధికారులు ఉన్నారు.

ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.లక్ష జమ

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు విడుదల

ఆనందంలో లబ్ధిదారులు.. రెండో విడత లబ్ధిదారుల ఎంపిక షురూ

నేటి నుంచి క్షేత్ర స్థాయిలో అధికారుల పరిశీలన



భోగారంలో నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్లు

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు విడుదలయ్యాయి. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో మొదటి విడతలో 308 ఇళ్లు మంజూరయ్యాయి. అధికారుల ఆధ్వర్యంలో ముగ్గులు పోసి ఆయా ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అందులో బేస్మెంట్ వరకు పూర్తయిన ఇళ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. 20 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున

మిగతా 8వ పేజీలో...

పరిశీలనకు అంతా సిద్ధం

"ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించాం. 28వ తేదీ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారు. అనర్హులు ఉంటే వారిని జాబితాలో నుంచి తొలగిస్తాం. క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం అధికారుల బృందాలను ఏర్పాటు చేశాం."

-రమణమూర్తి, హౌజింగ్ పీడీ

పూర్తిస్థాయి పరిహారమివ్వాలి

కొడంగల్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అప్పాయిపల్లి శివారులోని మెడికల్, వెటర్నరీ కళాశాలల కోసం ప్రభుత్వం సేకరించిన భూములకు గాను రైతులకు పూర్తిస్థాయి పరిహారం ఇవ్వాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. సోమవారం ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు, తాండూర్‌లో సబ్‌కలెక్టర్‌కు రైతులు ఎరన్‌పల్లి శ్రీనివాస్, శేఖర్ గౌడ్, పకీరప్ప, రాములుగౌడ్, నర్సమ్మ, మోతీబాయి, వడ్డె శివమ్మ, తదితరులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన తమకు పూర్తి పరిహారం ఇవ్వలేదన్నారు. స్పందించిన అధికారులు కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామన్నారని తెలిపారు.

కుంటను పూడ్చేస్తున్నారు!

- రాళ్లు, మట్టితో నింపుతున్న రియల్‌వ్యాపారులు
- ఎకరం రూ.ఏడు కోట్ల పైమాటే
- నాగారంలో చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు

7



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రెవెన్యూ మరింత పటిష్టం

పకడ్బందీగా భూ భారతి అమలు.. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ వ్యవస్థను పూర్తి స్థాయిలో పటిష్టం చేసేందుకు భూ భారతి చట్టంను పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వేల్లి సమీపంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ధరణితో కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయన్నారు. అనేక లోపాలతో ఉన్న ధరణిని మార్చి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ చట్టం అమలు చేసే విషయంలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అధికారులు తప్పులు చేసే ఆస్కారం లేదన్నారు. భూ భారతిలో భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సర్వే చేసి పొందుపరిచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కొత్త నక్షలను ఏర్పాటు చేసి..

రెవెన్యూ సమస్యలను దగ్గరుండి పరిష్కరించడానికి గ్రామ స్థాయిలో ప్రత్యేకంగా రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని తెలిపారు. సర్వేయర్ల సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా నిపుణులైన 6 వేల మంది సర్వేర్లను ప్రభుత్వ నియమిస్తుందన్నారు. ఈ సర్వేయర్లు ఇచ్చిన నివేదికలతో భూముల హద్దులు ఏర్పాటు చేసి కొత్త నక్షాలను తయారు చేసి వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారన్నారు. భూ భారతిని ఉన్నతస్థాయి అధికారి పర్యవేక్షణలో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, వజ్రేశ్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా లంకా దహనం



లంకా దహన కార్యక్రమంలో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

తాండూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తాండూరు శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లోని రెండో ప్రధాన ఘట్టమైన లంకా దహనం సోమవారం తెల్లవారుజామున అట్టహాసంగా జరిగింది. ఆదివారం అర్ధరాత్రి ఆలయ నుంచి ప్రారంభమై పల్లకీ సేవ తెల్లవారు జాము వరకు బసవన్న కట్ట వద్దకు చేరుకుంది. ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. లంకా దహనం కార్యక్రమంలో ఆర్బీవోఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీ బాలకృష్ణరెడ్డి, సీఐ సంతోష్ కుమార్‌ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శెట్టి సురేష్, కొటం సిద్ధిలింగం, వీరశైవ యువదళ్ ప్రతినిధులు, వీరశైవ సమాజ ప్రతినిధులు, పట్లోళ్ల నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

'భూ భారతి'తో సమస్యలు పరిష్కారం

తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్.. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

మోమిన్‌పేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి దోహదపడుతుందని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి పోర్టల్‌పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధిత భూములు, ఆర్‌వోఆర్ మార్పులు, చేర్పులు, సాదా బైనామాలు లాంటి సేవలు సులభతరం అవుతాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోని ప్రజల దగ్గరికే అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసి అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జూన్ 2 నుంచి భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తామని తెలిపారు.

హాస్టల్ భవనాన్ని కూడా..

మీసేవ ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తులు పట్టాలో మార్పులు, చేర్పులు, ఒకరి పేరుపై నుంచి మరొకరి పేరుపై నమోదైన భూములను సరి చేసి నూతన పట్టాపాస్ పుస్తకాలు అందిస్తామన్నారు. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అన్నీ మ్యాడ్యుల్స్‌ను చెక్ చేసి వారి వారి అధికారాలతో సరి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. అనంతరం ఆ పక్కనే ఉన్న పాత బీసీ హాస్టల్ భవనాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డీవో వాసుచంద్ర, తహసీల్దార్ మనోహరచక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవో మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

» అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి అందించే ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులపై చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రజావాణిలో 106 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో టీడీపీ ఆదర్శం

ఆమనగల్లు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): సభ్యత్వ నమోదులో తెలుగు దేశం పార్టీ దేశంలోప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలిచిందని టీడీపీ రాష్ట్ర నాయకుడు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యుడు, ఆమనగల్లు బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ అన్నారు. టీడీపీ సభ్యత్వాన్ని పార్టీ శ్రేణులు గౌరవంగా భావించాలని అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ సభ్యత్వ డిజిటల్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వనమోదులో టీడీపీ అన్ని రాజకీయ పార్టీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. నాయకులు వజ్రలింగం, తిమ్మయ్య, సత్తయ్య, కాలే శివ, జగన్, మహేశ్, నిజలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధికి గ్రంథాలయాలు అవసరం

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్/చౌదరిగూడ, ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి): దేశ సమగ్రాభివృద్ధికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. షాద్‌నగర్‌లో రూ.75లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల్లో కాంపిటీషన్ పుస్తకాలతో పాటు, ఇతర పుస్తకాలను అందుబాటులోకి తీసుకవచ్చామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్, వైస్‌చైర్మన్ రవీందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రాణి, గ్రంథపాలకుడు జీవీ శ్రీనివాస్ రాజు, షాద్‌నగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు అనితాశ్రీనివాస్‌గౌడ్, సోమ్లు నాయక్, వేణుగోపాల్, శివశంకర్‌గౌడ్, జెనిగె జగన్, జె.సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.కాగా కొందుర్గులోరూ.1.20లక్షలతో మంజూరైననూతన గ్రంథాలయనిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, మధుసూదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్మాణం కోసం స్థలదాత పెద్ది శ్రీనివాసులు మాట్లాడారు.

రూ.కోటిలో సీసీ రోడ్డు నిర్మాణం

కొత్తూర్‌లోని పెంజర్ల చౌరస్తా సమీపంలో గల బైపాస్ రహదారి సర్వీస్ రోడ్డు నుంచి కేజీబీవీ వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. కమిషనర్ బాలాజీ, పబ్లిక్ హెల్త్ డీఈఈ సాదిక్, వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ సోమ్లునాయక్ పాల్గొన్నారు.


కొత్తూర్: గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్, మధుసూదన్‌రెడ్డి

గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

నందిగామ:మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మండల నాయకులు ఎమ్మెల్యేశంకర్‌తో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.మధుసూదన్‌రెడ్డి స్పందిస్తూ గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.శివ శంకర్‌గౌడ్, జంగ నర్సింహులు, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం


ఆర్థికసాయం అందిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు,ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటానని టాస్కీసీవోవో, ఐక్యతఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కొత్తకుంట తండా, పోలెపల్లిలో సోమవారం సుంకిరెడ్డి పర్యటించారు. పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి చెంది నష్టపోయిన కొత్తకుంటతండాకు చెందినకేతావత్‌శంకర్‌ను పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. పోలెపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన లాలయ్యను పరామర్శించి చికిత్సకు రూ.10 వేలు సాయమందించారు. కర్నాటి బుచ్చిరెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్‌గౌడ్, అభినవ్‌రెడ్డి, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఉమ్రా యాత్రికులకు ఘనస్వాగతం

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఈనెల 7న హైదరాబాద్ నుంచి ఉమ్రా యాత్రకు బయలుదేరిన వారు సోమవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వారికి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. 15 రోజుల పాటు మక్కాలోని మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి హైదరాబాద్‌కు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు. ఆల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ హాఫీజ్ మొహ్మద్ ఫయాజ్ అలీ తదితరులున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిమ్స్ వైద్యులు డాక్టర్ దివ్య తెలిపారు. జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్‌లో సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. డాక్టర్ పూనమ్ సుతార్, పల్లె దవాఖాన వైద్యుడు జగదీష్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో అవార్డు రావడం అభినందనీయం


నరేందర్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

యాచారం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మాల్ గ్రామపంచాయతీకి ఆత్మనిర్భర్ జాతీయస్థాయి అవార్డు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలత, కార్యదర్శి వైవీ రాజులను సోమవారం ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సన్మానించారు. గ్రామాభివృద్ధికి చేసిన కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు. మాజీ సర్పంచ్ కవితతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులను అభినందించారు.

'ఉపాధి' కూలీల సమస్యలు పరిష్కరించాలి

చేవెళ్ల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం కూలి రేట్లు పెంచి ఇవ్వాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు జె.అంజయ్య తెలిపారు. ఈమేరకు సోమవారం వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే చేవెళ్లలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 75లో ఉన్న నాలుగు ఎకరాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. బానూరు సుబాన్‌రెడ్డి, ఎం.సువర్ణ, యశోద, యాదమ్మ, సువర్ణ, చంద్రమ్మ, ఎల్లమ్మ, తదితరులున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్

చేవెళ్ల, ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ అన్నారు. సోమవారం చేవెళ్లలో ఎస్‌ఎఫ్‌ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు.ఈనెల 25,26,27న ఖమ్మంలో జరిగే 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు సమీర్, కార్యదర్శులు అరుణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మహేశ్వరం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్‌అన్నారు. సోమవారం మహేశ్వరంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడే వేడుకలను విజయవంతం చేయాలన్నారు. శేఖర్, కృష్ణ, నర్సింహా, రమేష్, సాగర్, అంజయ్య, శ్రీశైలం, యాదయ్య పాల్గొన్నారు.

నేడు ఇంద్రారెడ్డి వర్ధంతి

చేవెళ్ల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): నేడు(మంగళవారం) మాజీ హోం మంత్రి, దివంగత ఇంద్రారెడ్డి వర్ధంతిని నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ చేవెళ్ల మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తెలిపారు. సోమవారం చేవెళ్లలో మీడియాతో మాట్లాడుతూ ఇంద్రారెడ్డి వర్ధంతిని కౌకుంట్లలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే సబితారెడ్డి, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారని చెప్పారు.


తండాలో స్కూల్ భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శిథిలావస్థలోని పాఠశాలల పరిశీలన

కోట్‌పల్లి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను ఎంపీడీవో డేనియల్, ఎంఈవో చంద్రప్ప పరిశీలించారు. సోమవారం మోత్కుపల్లి, జిన్నారం, కంకణాలపల్లి, బార్వాద్‌తాండ, మద్గుల్‌తండాల్లో పాతబడి స్లాబ్ ఊడుతున్న పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ జితేందర్. హెచ్‌ఎంలు రత్నకుమారి, విశ్వేశ్వర్, శారద, శ్రీనివాస్, అఖిల, శేఖర్, ప్రణయ్, శ్రీలక్ష్మి ఉన్నారు. అంతకుముందు కరీంపూర్‌లో నిర్మిస్తున్న కస్తూర్బాగాంధీ పాఠశాలను ఎంఈవో సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఏఈ రాంకిషోర్‌కు సూచించారు.


హెచ్‌ఎంతో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ్‌కుమార్

పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

బషీరాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీవో విజయ్‌కుమార్ సోమవారం సందర్శించారు. తరగతి గదులను చూశారు. హెచ్‌ఎం సాజీదాబేగం, టీచర్లతో సమస్యలపై చర్చించారు. గదుల పైకప్పు ఊడి పడేలా ఉందని, విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. గదుల రిపేర్ల కోసం నివేదిక పంపుతామని చెప్పారు.

బాలికల హాస్టల్ సందర్శన

బషీరాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌ను బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేశ్ సోమవారం సందర్శించారు. భవనం, గదుల పెయింటింగ్ పనులను పరిశీలించారు. వార్డెన్‌తో మాట్లాడారు. పనులు నాణ్యతగా చేయించాలని సూచించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


వార్డెన్‌తో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్

నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి

యాలాల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున పరిహారం ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లకు మక్కలు, వరి, జొన్న పంటలు పాడయ్యాయని తెలిపారు. మామిడికాయలు రాలిపోయాయని పేర్కొన్నారు. పంటలు పాడవకుండా ఉండాలంటే ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలేర్పాటు చేయాలని కోరారు.


మల్కయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను పెడుతున్నామని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం జోడిమెట్లలోగల పోచారం చౌరస్తాలో బద్దం కృష్ణారెడ్డి, బద్దం బుచ్చిరెడ్డి, బద్దం బుచ్చమ్మ, బద్దం నర్సింహారెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. బాటసారులు, వాహనదారులకు ఎండలో దాహాన్ని తీర్చేలా దీనిని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బి.సత్తిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీశైలం, కార్తీక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న రామ్మోహన్‌రావు, సీఐటీయూ నాయకులు

బీజేపీవి కార్మిక వ్యతిరేక విధానాలు

తలకొండపల్లి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామ్మోహన్‌రావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న లేబర్ కోడ్‌లను, కార్మిక వ్యతిరేక విదానాలను నిరసిస్తూ మే 20న కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తలకొండపల్లి మండల సీఐటీయూ సమావేశం సోమవారం మండల కేంద్రంలో ఏరియా కమిటీ అధ్యక్షుడు పెంటయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రామ్మోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్‌కార్యాచరణ రూపొందించారు. మే 20న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మె, మేడే వేడుకల విజయవంతంపై చర్చించారు. రామ్మోహన్ రావు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు ఉద్యమాలు చేసి 8 గంటల పనిదినాలు సాధించుకుంటే మోదీ సర్కార్ అందుకు విరుద్ధంగా చట్టాలు తీసుకువస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టేందుకు కార్మికులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ప్రేమలత, రమాదేవి, లక్ష్మయ్య, రమేశ్, జంగయ్య, యాదమ్మ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

24న అనంతగిరి ఆలయ భూముల వేలం

వికారాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అనంతపద్మనాభ స్వామి ఆలయం, అనంతగిరి పరిధి పొలాలను 3సంవత్సరాల కౌలు కోసం వేలాన్ని ఈ నెల 24, 25 తేదీల్లో నిర్వహిస్తామని ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ సోమవారం తెలిపారు. 24న ఉదయం 11గంటలకు వికారాబాద్, పూడూరు, ధారూరు మండలాల్లోని భూములు, 25న పరిగి, దోమ మండలాల్లోని భూములను వేలాన్ని అనంతగిరి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. పాల్గొనదల్చిన రైతులు రూ.2వేల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని వారు కోరారు.

నేటి నుంచి భూ భారతి అవగాహన సదస్సులు

తాండూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూ భారతి చట్టం 2025పై ప్రజలకు, రైతులకు తాండూరు నియోజకవర్గంలో ఈ నెల 22 నుంచి అవగాహన సదస్సులకు నిర్ణయించారు. 22న తాండూరు,బషీరాబాద్ మండలంలో, 28న యాలాల, పెద్దేముల్ మండలాల్లోని రైతు వేదికల వద్ద సమావేశాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని చట్టంపై అవగాహన పొందాలని రెవెన్యూ అధికారులు సూచిస్తున్నారు.

ప్రజా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

వికారాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి):ప్రజా ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా వెంటవెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించి 140 ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యల ఫిర్యాదులను రెవెన్యూ అధికారులకు పంపి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

27న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

కందుకూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 27న పరీక్ష నిర్వహించనున్నట్లు నేదునూరు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణుప్రియ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. 7 నుంచి 10వ తరగతుల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. నేటి నుంచి ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష రాయనున్న విద్యార్థులు పరీక్ష సమయానికి 45నిమిషాల ముందుగానే కేంద్రానికి చేరుకోవాలన్నారు. మార్చి 20 వరకు దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.


కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

చెన్‌గోముల్ సంతను పునరుద్ధరించాలి

పూడూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలో వారాంతపు సంతను పునరుద్ధరించాలని చెన్‌గోముల్ వాసులు పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో మాదిరిగానే సంతకు అనుమతివ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాజు, బాలయ్య, కిష్టయ్య, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో గందరగోళం

లెక్క తేలని ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ.. వార్డు ఆఫీసర్ల కుంటిసాకులు

వికారాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్ర భుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక గందరగోళంగా మారుతంది. వికారాబాద్ మునిసిపాలిటీలో 34వార్డులుండగా మొదటి లిస్టులో 1,489 మందిని ప్రకటించారు. అయితే చా టలా మంది అర్హుల పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపాలన సభల్లో పేదల నుంచి ద రఖాస్తులను స్వీకరించారు. పట్టణంలో 15వేలకుపైగా ఇళ్ల కోసం అప్లికేషన్ పెట్టారు. బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. లబ్ధిదారుల కేటగిరీ ప్రకారం 13,111మందిని అర్హులుగా ఎంపిక చేయగా మొదటి లిస్టులో 1,489 మందినే ప్రకటించడంతో చాలా మంది నిరుత్సాహానికి గురయ్యారు.



చేతులెత్తేస్తున్న అధికారులు

ఈ విషయమై పేదలు అధికారులను ప్రశ్నిస్తే.. అది తమకు తెలియదని, అప్పట్లో ఎంక్వైరీ చేసి లిస్టు ఫైనల్ చేశారని చెబుతున్నారు. బిల్‌కలెక్టర్ల పరిశీలనానంతరమే లిస్ట్ ఆన్‌లైన్లో నమోదు చేసిన ట్టు పేర్కొంనటున్నారు. ఇళ్లున్న వారికి, గతంలో గృహరుణం పొందిన వారికే మల్లా ఇందిరమ్మ ఇం డ్లు కేటాయించారని పేదలు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడితో వారికి ఇష్టం ఉన్న వారికే ఇం డ్లు మంజూరు చేశారంటున్నారు. అధికారులు మ రోసారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఇళ్లు పేదలకే ఇండ్లు మంజూరు చేసి వెంటనే గ్రౌండింగ్ చేయాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు.

ఆన్‌లైన్ విధానంలోనే ఎంపిక



ఇందిరమ్మ ఇండ్ల పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే చేపట్టాం. నాయకులకుగానీ, అధికారులకుగానీ ప్రమేయం లేదు. మొదటి లిస్టులో 1,489 మంది పేర్లు ఉన్నాయి. వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. అనర్హులుంటే పేరు కట్ చేస్తాం. ఇండ్ల ఎంపికలో ఎవరి ప్రమేయమూ ఉండదు.

- జకీర్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్

అనుమతుల్లేని నిర్మాణాలపై ఉక్కుపాదం

కొత్తూర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని స్థానిక మున్సిపల్ కమిషనర్ బాలాజీ హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామికవాడ శివారులో అనుమతులు లేకుండా కొందరు గోదాంల నిర్మాణాలు చేపట్టారని, వారికి నోటీసులు జారీ చేశామని చెప్పారు. అలాగే ఫాంహౌజ్‌లలో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలో వారికి కూడా నోటీసులు అందజేస్తామన్నారు. నోటీసులకు స్పందించకపోతే నిర్మాణాలను కూల్చివేయిస్తామన్నారు. నూతనంగా ఇల్లు నిర్మించేవారు మున్సిపాలిటీ అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు. కాగా, పరిశ్రమలు, గోదాంలకు మున్సిపల్ ట్యాక్స్‌లు తక్కువగా నిర్ణయించారని, గృహాలకు మాత్రం అధికంగా నిర్ణయిస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు కమిషనర్ స్పందిస్తూ రివిజనల్ మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు.

తైబజార్‌కు బ్రేక్!

- టెండర్ రద్దుపై తలలుపట్టుకుంటున్న అధికారులు
- ఎమ్మెల్యే నిర్ణయంతో రైతులు, వ్యాపారుల హర్షం

తాండూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపల్ అధికారులు వక్రమార్గంలో ఖజానా నింపుకునేందుకు ప్రజలపై పన్నుల భారం వేస్తున్నారు. కార్యాలయంలో ఏసీలు, అధికారులకు వాహనాలంటూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. రూ.43లక్షలతో ఏసీలు, కార్పొరేట్ తరహాలో క్యాబిన్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే రోడ్లపై పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, పూలు తదితర చిరు వ్యాపారులు, రైతులపై తైబజార్ భారం మోపుతున్నారు. మున్సిపాలిటీ నిధులు దుబారా చేసి రైతులు, చిరువ్యాపారులపై భారం వేసే ప్రయత్నాలు చేశారు. తై బజార్‌కు ఈ నెల 4న టెండర్లు వేశారు. రైతులు, చిరు వ్యాపారులు రోజూ వారు ఆక్రమించే స్థలాన్ని బట్టి రూ.50 నుంచి 100 వసూళ్లకు ప్రణాళిక వేశారు. ఈ ఫీజుపై రైతులు, చిరు వ్యాపారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారు ఏకంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి మొరపెట్టుకోగా తై బజార్‌ను రద్దు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. నిజానికి తాండూరులో 11ఏళ్ల తైబజార్ విధానాన్ని ఎత్తేశారు. ఇప్పుడు కొత్తగా తైబజార్‌కు ఎమ్మెల్యేకు చెప్పకుండా ప్రత్యేకాధికారి నుంచి అప్రూవల్ తీసుకొని టెండర్ ఓకే చేశారు. కాంట్రాక్టర్ రూ.10.21లక్షలకు వేలాన్ని దక్కించుకున్నాడు. రైతులు, వ్యాపారుల వ్యతిరేకించారు. దీంతో టెండర్ కోసం తీసుకున్న డిపాజిట్లు వాపస్ చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అయితే టెండర్ రద్దు చేస్తే ఏమైనా న్యాయపర చిక్కులొస్తాయా అని అధికారులు తలపట్టుకుంటున్నారు. ప్రస్తుతమైతే తైబజార్ వసూలు చేయడం లేదు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే నిర్ణయంతో చిరువ్యాపారులు, రైతులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.


తాండూరు మునిసిపల్ కార్యాలయం

కుంటను పూడ్చేస్తున్నారు!

- రాళ్లు, మట్టితో నింపుతున్న రియల్‌వ్యాపారులు
- మూడెకరాల భూమి కబ్జాకు యత్నం
- ఇక్కడ ఎకరం రూ.ఏడు కోట్ల పైమాటే
- భారీ షెడ్డు వేసేందుకు ముమ్మర ప్రయత్నాలు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు


గోధుమకుంట చెరువును పూడ్చుతున్న కబ్జాదారులు

కీసర, ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి): తమ స్వలాభాం కోసం పలువురు రియల్ వ్యాపారులు కుంటను పూడ్చేస్తున్నారు. దాదాపు 3 ఎకరాలలో ఉన్న కుంటను బండరాళ్లు, మట్టి పోసి మాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పట్టపగలే దర్జాగా పూడుస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని గోధుమకుంట గ్రామంలో సర్వే నంబర్ 38లో 3 ఎకరాలలో ఈ కుంట విస్తరించి ఉంది. అక్కడ ఎకరం సుమారు రూ.7- రూ.8 కోట్లు పలుకుతోంది. దీంతో ఆ వ్యాపారుల కన్ను గోధుమకుంటపై పడిది. దీంతో తమ పట్టా భూమికి ఆనుకొని ఉన్న ఈ కుంటను పూడ్చుందుకు రంగం సిద్ధంగా చేశారు. ఈ మేరకు పగలురేయి తేడా లేకుండా బండరాళ్లు, మట్టితో పూడ్చేస్తున్నారు.

పట్టించుకోని స్థానికులు

గతంలో పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం ఇప్పుడు నాగారం మున్సిపాలిటీలో విలీనమైంది. దీంతో తాము చేసే పనికి అడ్డంకులు తొలగాయి అనుకొని రియల్ వ్యాపారులు కోట్ల విలువైన భూమి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు. మూగ జీవాల దాహార్తిని తీర్చే ఈ కుంటను కబ్జా చేస్తున్నా స్థానిక నాయకులు, గ్రామస్తులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో మాజీ సర్పంచ్ దగ్గర ఆ కుంట పక్కనే ఉన్న భూమిని కొనుగోలు చేసినట్లు, కుంట కూడా అందులో భాగమే అన్నట్లు మాయమాటలు చెప్పి కుంటను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కుంటపై అవగహన ఉన్న వ్యక్తులను మచ్చిక చేసుకొని వారికి చేతులు తడుపుతూ, తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఈ అంశంపై ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్‌కు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోధుమకుంటను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు

చౌదరిగూడ, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందడం లేదని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యదర్శులు, అధికారులు గ్రామాల్లో తిరగకుండా కొంతమంది ప్రవేట్ వ్యక్తులతో సర్వే నిర్వహించి నిజమైన అర్హులను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి దూరం చేశారని మండిపడ్డారు. అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో సర్వే నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రాజు, కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న కేంద్రం'

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపర్చుతూ దేశ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మల్కారం, రామంజపూర్, రామంజపూర్ తండా, బోటిగూడ గ్రామంలో పర్యటించారు. మండల ఉపాధ్యక్షుడు రమేశ్, బంగారం కుమార్, అశోక్, రఫీక్, సలీమ్, బాబన్న, జైపాల్‌రెడ్డి, నజీర్, తాజ్, శ్రీరాములు, గణేశ్‌యాదవ్, లింగం, రవి, తదితరులు పాల్గొన్నారు.

నిధుల కోసం మంత్రికి కృష్ణానాయక్ వినతి

ఆమనగల్లు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కృష్ణానాయక్ సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఐసీసీ దేశవ్యాప్తంగా ఆదివాసీ నాయకత్వాన్ని పెంపొందించడం కోసం జిల్లాల వారిగా ఆదివాసీ ట్రైబల్ ట్రేడింగ్ క్యాంపులు నిర్వహిస్తోంది. అందులో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న కృష్ణానాయక్ మంత్రి సీతక్కను, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో తండాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రత్యేక నిధుల కేటాయింపు గూర్చి కోరగా సానుకూలంగా స్పందించినట్లు కృష్ణనాయక్ తెలిపారు.


లక్ష్మారెడ్డి నివాసంలోకి వెళ్తున్న ఎమ్మెల్సీ కోదండరాం

మారం విజయను పరామర్శించిన ఎమ్మెల్సీ కోదండరాం

ఘట్‌కేసర్. ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకుడు మారం లక్ష్మారెడ్డి సతీమణిని ఎమ్మెల్సీ కోదండరాం పరామర్శించారు. సోమవారం ఘట్‌కేసర్‌లోని లక్ష్మారెడ్డి నివాసానికి వచ్చిన ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న విజయను పరామర్శించి ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.


కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

ఆదిభట్ల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అసంఘటిత కార్మికుల సమస్యలు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని మే 20న చేపట్టనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు నర్సింహ కోరారు. ఈమేరకు కార్మికులతో కలిసి ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పనికి తగిన వేతనం అమలు చేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్మికులు మల్లారెడ్డి, మల్లికార్జున్, గణేష్, జయ, సదానంద్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీమా సదుపాయం అభినందనీయం

యాచారం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న వారికి అంకిత ఎన్‌జీవో సంస్థ బీమా సదుపాయం కల్పించేందుకు ముందుకురావడం అభినందనీయమని ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం చౌదర్‌పల్లితో పాటు చిన్నతూండ్ల గ్రామాలకు చెందిన కూలీలకు ఈస్టర్న్ గవర్నమెంట్ ఇన్సూరెన్స్ కింద రూ. రెండు లక్షల బీమా పత్రాలు ఎంపీడీవో అందించారు. ఏపీవో లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, అంకిత సంస్థ ప్రతినిధి బ్రహ్మం తదితరులున్నారు.


జేఈఈ మెయిన్స్ ఆలిండియా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను నారాయణ బొంగులూరు బ్రాంచ్ కళాశాల సిబ్బంది సన్మానించింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ డివిజనల్ డీన్ రామలింగారెడ్డి, కోర్ డీన్ పి.శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఏజీఎం ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.సుబ్బారెడ్డి, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. దెబ్బతిన్న పంట

- ఈదురు గాలులతో పంట నష్టం
- కల్లాల్లో తడిసిన ధాన్యం


దోమ: రాకొండలో తడిసిన వడ్ల కుప్ప


మోమిన్‌పేట్: వర్షానికి ధ్వంసమైన మొక్కజొన్న పంట


దోమ-పాలెపల్లి రోడ్డులో విరిగిపడిన చెట్టు

దోమ, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులు, అకాల వర్షానికి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. వడ్లు తడిసిపోయాయి. తోటల్లో మామిడి కాయలు రాలాయి. రైతులకు తీవ్ర నష్టం సంభవించింది. రాకొండలో ఇళ్లు, పొలాల వద్ద ఎండబోసిన వడ్లు తడిశాయని నరేశ్ అనే రైతు తెలిపాడు. కొనుగోలే కేంద్రం వారు గన్నీబ్యాగులు ఇవ్వక కుప్పగా పోశామన్నారు. దోమ-పాలెపల్లి బీటీ రోడ్డుపై తుమ్మ చెట్లు విరిగి పడి రాకపోకలు స్తంభించాయి.

పరిగి: పరిగి ప్రాంతంలో సోమవారం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది. పరిగి, రాఘవాపూర్, కాళ్లాపూర్, రంగాపూర్, పేటమాదారం గ్రామాల్లో వాన పడింది. పరిగిలో గంగనోళ్ల శ్రీనివాస్ గేదెను పొలం వద్ద చెట్టు కింద కట్టేయగా పిడుగుపాటుకు మృత్యువాతపడింది. గేదే విలువ లక్ష ఉంటుంది. రంగంపల్లిలో గొల్ల మల్లేశ్ గేదె కూడా పిడుగు పాటుకు మృతిచెందింది. వర్షానికి రెవెన్యూ కార్యాలయంలో నీరు చేరింది. వందేళ్ల క్రితం నిర్మించిన కార్యాలయం కూలుతోంది. నీటి ఎలా పనిచేయాలని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మోమిన్‌పేట్: మండలంలోని ఎన్కతలలో పంటలకు నష్టం వాటిల్లింది. ఉల్లిపంట, మొక్క జొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లింది.

ఘట్‌కేసర్: సోమవారం సాయంత్రం ఘట్‌కేసర్ మండలంలో మోస్తారు వర్షం కురిసింది. 20 నిముషాలు కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందారు.

ధారూరు: నాగారం, మైలారం, నాగ్‌సాన్‌పల్లి గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. గాలులు, వర్షంతో చెట్లు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కోతకొచ్చిన వరి పంట దెబ్బతింది.

బొంరాస్‌పేట్: అకాల వర్షానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు ఇబ్బందులకు గురయ్యారు. మండల కేంద్రం, మెట్లకుంట, ఏర్పుమళ్ల, మదన్‌పల్లి, మహంతీపూర్, తుంకిమెట్ల గ్రామాల్లో వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వడ్లు తడిశాయి. టార్పలిన్లు కప్పి ఉంచిని నీరు చేరడంతో తొలగించేందుకు రైతులు అవస్థలు పడ్డారు.

మండలంలో 198 ఎకరాల్లో పంటనష్టం

తాండూరు రూరల్: తాండూరు మండలంలోని 11 గ్రామాల్లో 198ఎకరాల్లో పంటనష్టం జరిగిందని ఏవో మండల వ్యవసాయాధికారి కొమరయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. బెల్కటూర్, అంతారం, ఎల్మకన్నె, కోనాపూర్, చెనిగేష్‌పూర్, ఖాంజాపూర్, చింతామణిపట్నం, చెంగోల్, రాంపూర్‌తండా, రాంపూర్ గ్రామల్లో ఇటీవలి వర్షాలకు పంటనష్టం జరిగిందన్నారు. మొత్తం 102 మంది రైతుల వరి, అరటి, మొక్కజొన్న పంటలకు నష్టం జరిగినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇదిలా ఉంటే సోమవారం మల్కాపూర్‌లో పిడుగుపడింది. భవానీ కాలనీలో మునీర్ ఇంటి ముందున్న వేపచెట్టుపై పిడుగుపడింది. ఆ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది.


తాండూరు రూరల్: సంగెంకలాన్‌లో వడగండ్ల వర్షానికి విరిగిపడిన అరటి చెట్లు

క్రైం కార్నర్

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం


మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

మూడుచింతలపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన శామీర్‌పేట్ మండలంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కట్టమైసమ్మ బ్రిడ్జి వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నేంచి మెట్‌పల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సు అజాగ్రత్తగా నడపడంతో వ్యక్తి ఢీకొంది. దీంతో వ్యక్తి కాలుకు, తలకు గాయాలయ్యాయి. స్థానికులు అతడిని ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. మృతుడి వయస్సు 25 నుంచి 30 వరకు ఉంటుందని, బ్లూ కలర్ ప్యాంట్ తెల్ల చుక్కల బ్లూషర్ట్ ధరించాడని చెప్పారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు శామీర్‌పేట్ పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. ముగ్గురుకి గాయాలు

పెద్దేముల్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్ తరలించిన సంఘటన గోపాల్‌పూర్ సమీపంలో సోమవారం జరిగింది. నాగులపల్లికి చెందిన నాగరాజు, మహేష్‌రెడ్డి, నరసింహ, నవీన్ రెండు బైక్‌లపై వెళ్తూ గోపాల్‌పూర్ సుద్దగనుల సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. నాగరాజు, మహేష్‌రెడ్డి, నరసింహలు గాయపడ్డారు. స్థానికులు అంబులెన్స్‌లో తాండూరు జిల్లాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించడంతో అక్కడికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీనిపై తమకు సమాచారం లేదని పోలీసులు చెప్పారు.

తాళం వేసిన ఆరు ఇళ్లలో చోరీ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): దొంగలు తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చోరీకి పాల్పడ్డారు. ఆరు ఇళ్లలో దొంగతనం చేశారు. ఘట్‌కేసర్ క్రైం సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అవుశాపూర్ జగత్ స్వప్న వెంచర్‌లోని ఆరు ఇళ్లలో ఇద్దరు దొంగతనానికి పాల్పపడ్డారు. కె.రాజేంద్రప్రసాద్ కుటుంబం వేములవాడకు వెళ్లారు. సోమవారం వచ్చి చూసేసరికి చోరీ విషయం గమనించారు. సమాచారంతో పోలీసులు చేరుకొని పరిశీలించగా మరో ఐదు ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీ చేసినట్టు గుర్తించారు. రాజేంద్రప్రసాద్ ఇంట్లో 15గ్రాముల బంగారు అభరణాలు, పది వేల నగదు ఎత్తుకెళ్లారు. అంజలి, థామస్, రవి,అనంతన్, శైలు ఇళ్లలోనూ గొంగలు పడ్డారు. వారిళ్లలో ఏమీ దొరకనట్టు తెలుస్తోంది. సీసీ పుటేజీలను పరిశీలించగా ఇద్దరు దొంగలు ముసుగు ధరించి చోరీకి పాల్పడినట్లు తేలింది. మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, సీఐ పరశురాంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు క్రైం సీఐ వివరించారు.

రాత్రిపూట అక్రమంగా మొరం తరలింపు


దుకాణ యజమానిని విచారిస్తున్న ఆర్ఐ సుధ

బషీరాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): రాత్రి వేళలో అక్రమంగా మొరం తరలించడంపై బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేశ్ సోమవారం సీరియస్‌గా స్పందించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బషీరాబాద్‌కు చెందిన నాగేంద్రయ్య కొత్తగా దుకాణాలను నిర్మిస్తున్నారు. ఆదివారం రాత్రి 10:30గంటల సమయంలో ఇందర్‌చెడ్ మార్గంలోని మొరం క్వారీ నుంచి ట్రాక్టర్లతో మొరం తరలించారు. స్థానికులు రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులకు తెలిపారు. దీంతో దుకాణ యజమాని, ట్రాక్టర్ల డ్రైవర్లు పారిపోయారు. సోమవారం తహసీల్దార్ వెంటనే ఆర్ఐ సుధను మొరం తరలించిన దుకాణాల వద్దకు పంపి విచారణ జరిపించారు. మొరం ఎన్ని ట్రాక్టర్లు తెచ్చారో చెప్పాలని అడిగారు. దీనిపై ఆర్ఐ.. తహసీల్దార్‌కు వివరించారు. అక్రమంగా మొరం తరలించిన వ్యక్తికి రూ.10వేల జరిమానా విధించినట్లు ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు.

ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.లక్ష జమ

(5వ పేజీ తరువాయి)

వారి ఖాతాల్లో జమ చేసినట్లు హౌజింగ్ పీడీ రమణమూర్తి తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు ఫొటోలు తీసి ఆన్‌లైన్ అప్‌లోడ్ చేస్తున్నారు. మిగతా ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతుండగా మరికొన్ని ఇంకా ప్రారంభదశలోనే ఉన్నాయి. లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయిలో రూ.లక్ష, స్లాబ్ వరకు రూ.లక్ష, స్లాబ్ పూర్తయిన తర్వాత రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో రూ.లక్ష చొప్పున ప్రభుత్వం విడుదల చేయనుంది.

28వ తేదీ వరకు పరిశీలన..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రెండో విడతను సైతం ఇప్పటికే అధికారులు ప్రారంభించారు. 28వ తేదీలోపు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఇప్పటికే మున్సిపాల్టీలు, మండలాల్లో అధికారులు ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించారు. నేటి నుంచి క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలిస్తారు. ఇళ్ల కోసం అందిన దరఖాస్తులను ఇందిరమ్మ కమిటీలు పరిశీలించి జాబితాను అధికారులకు అందజేశారు. మార్చిలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ప్రకటించనున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక

మోమిన్‌పేట్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మోమిన్‌పేట్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘాన్ని సోమవారం ఎన్నుకన్నారు. అధ్యక్షుడిగా బొడ్డు జగన్నాథ్‌రెడ్డి ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలు తిరుపతమ్మ, రజిత, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, కోషాధికారి స్వప్న, ప్రధాన జాయింట్ సెక్రటరీ మైపాల్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి జనార్ధన్, ప్రచార ఇన్‌చార్జి విక్రమ్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, సుమి త్ర, వెంకటయ్య, సుగుణ, తిరుపతమ్మ, ప్రవీణ్‌కుమార్, ఇందిర, విక్రమ్‌రెడ్డి, రజిత, వీణ, ప్రేమ్‌కుమార్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.


ఎన్నికైన పంచాయతీ కార్యదర్శుల సంఘం కమిటీ

అకాల వర్షం.. తీరని నష్టం

(5వ పేజీ తరువాయి)

బిస్కల్, గుండ్లమర్పల్లి, కొంశెట్‌పల్లి, మల్లికార్జునగిరి, మోమిన్‌పేట్ మండలంలో అమ్రాది కలాన్, కేసారం, మేకవనంపల్లి, రాంనాథ్‌గుడుపల్లి, ఏన్కతల, నవాబ్‌పేట మండలంలో ఆర్కతల, మీనపల్లి కలాన్, ముబారక్‌పూర్, ఎల్లకొండ, పూడూరు మండలంలో కెరవెల్లి, మంచన్‌పల్లి, పెద్ద ఉమ్మెంతాల్, పుడుగుర్తి, సిరాగాయపల్లి గ్రామాల్లో సాగు చేస్తున్న వివిధ పంటలకు కురిసిన వర్షాలతో భారీ నష్టం జరిగింది.

400 ఎకరాలకు పైగానే..

ఏప్రిల్ మొదట్లో కురిసిన వర్షానికి నవాబ్‌పేట మండలంలో 8మంది రైతులకు చెందిన 6.18ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు అధికారులు తేల్చారు. ఈ నెల 17, 18 తేదీల్లో కురిసిన భారీ, వడగండ్ల వర్షాలకు పెద్దేముల్, ధారూరు మండలాల్లో 400ఎకరాలకుపైగా పంటలు నేలరాలాయి. పెద్దేముల్ మండలం దుగ్గాపూర్, మన్సాన్‌పల్లి, చైతన్యనగర్, కొండాపూర్, రుక్మాపూర్, మారేపల్లి తండా, మంబాపూర్, ఖానాపూర్, జనగాం గ్రామాల్లో 301మంది రైతులకు చెందిన 363 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. అలాగే ధారూరు మండలంలో అల్లాపూర్, నాగసమందర్, మోమిన్‌కలాన్ గ్రామాల్లో 33 మంది రైతులకు సంబంధించిన 43 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది.

పండ్ల తోటలకు తీవ్ర నష్టం

ఈదురు గాలులు, కురిసిన వర్షానికి జిల్లాలో మామిడి, అరటి, బొప్పాయి తోటలకు నష్టం వాటిల్లింది. కోతదశలో ఉన్న మామిడి తోటలు దెబ్బతిన్నాయి.ఈసారి మామిడి పంట ఆశాజనకంగా ఉండడంతో రైతులు దిగుబడిపై గంపెడాశలు పెట్టుకున్నారు. గత నెలలో వీచిన ఈదురు గాలుల ఉధృతికి మామిడి తోటలకు కొంత నష్టం జరిగితే,వారం రోజులుగా ఈదురు గాలులతో కురుస్తున్న వర్షం మామిడికి మరింత నష్టం చేకూర్చింది. జిల్లాలో ఈదురు గాలులు, వడగండ్ల వర్షాలకు వంద ఎకరాల్లో పండ్ల తోటలకు నష్టం జరిగితే దాంట్లో 80ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం జరగగా, 20 ఎకరాల్లో అరటి, బొప్పాయి, ఇతర పండ్ల తోటలకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, 60 ఎకరాల్లో కూరగాయ పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్న క్రమంలో వేసిన కూరగాయ, ఆకుకూర పంటలను కాపాడుకునేందుకు రైతులు రాత్రింబవళ్లు కష్ట పడుతున్నారు. సాగు చేస్తున్న పంటలకు నీరు అందే విధంగా రైతులు శ్రద్ధ తీసుకుంటున్నారు. వేసిన పంట ఎండిపోకుండా కాపాడుకుంటున్న సమయంలో ఈదురుగాలులు, అకాల వర్షాలు తమకు అపార నష్టం కలిగించాయంటూ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. గాలులు, వడగండ్లతో కూరగాయ పం టలు, పండ్ల తోటలు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


నేల వాలిన బొప్పాయి(ఫైల్)

ప్రభుత్వం ఆదుకోవాలి...

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు సరైన పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంటలు చేతికందే దశలో కురిసిన వడగండ్ల వర్షం, వీచిన ఈదురు గాలులతో పంటలకు చాలా నష్టం వాటిల్లిందని, పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించి చేయూతనివ్వాలని కోరుతున్నారు. ఏటా అకాల వర్షాల రూపంలో పంటలకు నష్టం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిహారమివ్వాలి



రెండెకరాల్లో వరి సాగుచేసి కష్టపడ్డాం. పెట్టుబడులూ పెరిగాయి. దీనికి తోడు భూగర్భ జలాలు కూడా తగ్గడంతో రాత్రింబవళ్లు కష్టపడి పంటకు నీరందించా. కోసే సమయంలో వడగండ్ల వాన కన్నీరు మిగిల్చింది. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి

- వడ్ల ఈశ్వరయ్య, రైతు, దుద్యాల

బీజేపీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేయాలి

మోమిన్‌పేట్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఆశిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఎన్కతలలో సోమవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయం పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో చేవేళ్ల పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ రమేశ్, మాజీ మండల అధ్యక్షుడు భుజంగ్‌రెడ్డి పటేల్, శేఖర్, నాయకులు మొరంగపల్లి బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, మాణిక్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆశిరెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

దోమ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): దోమ మండలంలోని బొంపల్లి గ్రామానికి చెందిన నరేశ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిల్లో చికిత్స పొందాడు. ఈ విషయం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి తెలపడంతో సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.56వేలు మంజూరయ్యాయి. సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు నరేశ్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేశ్, నాయకులు మల్లారెడ్డి, బాల్‌రాజ్, చంద్రశేఖర్, రాము, మహేశ్, నర్సిములు, భీమయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి తదితరులు


దౌల్తాబాద్: దేవరఫస్లాబాద్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి, నాయకులు

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జయకృష్ణ అన్నారు. సోమవారం బొంరాస్‌పేట్, మరో 9 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వ్యాపారులకు తక్కువ ధరకు వడ్లు అమ్మి నష్టపోవద్దని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండలంలోని దేవరఫస్లాబాద్, గోకఫస్లాబాద్, చెల్లాపూర్, ఇమ్మాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. క్వింటాలుకు రూ.2,320 మద్దతు ధర ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కొడంగల్ ఏఎంసీ డైరెక్టర్లు కోటం రాములు, సేవ్యానాయక్, కార్యదర్శి అనంతయ్య, నాయకులు వెంకట్రాములు, రాజు, ఏఈవో నిఖిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దోమ: కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు అమ్మి సద్వినియోగం చేసుకోవాలని ప్యాక్స్ చైర్మన్ యాదవరెడ్డి అ న్నారు. మండలంలోని శివారెడ్డిపల్లి, మోత్కూర్, ఖమ్మంనాచారం, కొండాయపల్లి, బొంపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, నాయకులు అంతిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, యాదయ్యగౌడ్, శాంత్‌కుమార్, రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల: రైతులు వడ్లను తక్కువ ధరకు వ్యాపా రులకు అమ్మి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కొడంగల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ ఆకారం వేణుగోపాల్ అన్నారు. దుద్యాలలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏఈవో భావన, నాయకులు సీతారాంనాయక్, ఖలీల్‌పాషా, ఖాజా, కృష్ణ, ముజీబ్, శ్రీశైలంగౌడ్, సత్యనారాయణ, శ్రీకాంత్, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.


దుద్యాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ తదితరులు

ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం

యాలాల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): యాలాల మండలం దేవనూరు పాఠశాల జీహెచ్‌ఎం మాధురి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంగా సోమవారం నిర్వహించారు. పీఆర్టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తాండూరులోని సల్లా గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కడియాల చంద్రశేఖర్, దోమ అమర్నాథ్, గౌరవాధ్యక్షుడు దర్శిది వెంకట్‌రాంరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి భవిష్యత్తును బంగారు భవిష్యత్తు చేసేది కేవలం ఉపాధ్యాయులకే సాధ్యమన్నారు. అలాంటి ఉపాధ్యాయులలో మాధురి కూడా ఒకరి కొనియాడారు. ఉపాధ్యాయురాలు మాధవి వృత్తిపట్ల అంకితభావంతో ఉండేవారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఎంతగానో కృషిచేశారని పేర్కొన్నారు. కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చే వారికి మాధురి ఆదర్శప్రాయురాలని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ్రప్రద్, టీచర్లు, పీఆర్టీయూటీఎస్ మండల ప్రతినిధులు పాల్గొన్నారు.


ఉద్యోగ విమరణ పొందిన మాధురిని సన్మానిస్తున్న పీఆర్టీయూటీఎస్ నాయకులు

ఘనంగా పోషణ వారోత్సవాలు


మర్పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవాలు

మర్పల్లి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): పోషకాహారం పట్ల తల్లిదండ్రులు కలిగి ఉండాలని ఎంఈవో అంజిలప్ప అన్నారు. సోమవారం మర్పల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో పోషక వారోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎలాంటి పో షకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, పాఠశాల టీచర్లు రాజేశ్వర్, పండరి, ఏఎన్‌ఎం సైన, అంగన్‌వాడీ టీచర్లు గౌతమి, స్వరూప పాల్గొన్నారు.

యాలాల: యాలాల మండల పరిధిలోని ముకుందాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, యూత్ లీడర్ ఉదయ్‌కుమార్, లక్ష్మీనారాయణపూర్ సెక్టార్ టీచర్లు పలువురు మహిళలు పాల్గొన్నారు.


ముకుందాపూర్‌లో సీమంతం నిర్వహిస్తున్న టీచర్లు

పాఠశాలల గదుల మరమ్మతులకు చర్యలు


పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

పరిగి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఎంఏ కరీం తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పలు పాఠశాలలను ఏఈ చాణక్యరెడ్డి, ఎంఈవో గోపాల్‌లతో కలిసి సందర్శించారు. పాఠశాల గదులను పరిశీలించారు. పైకప్పులు పెచ్చులూడిపోవడం, శిథిలావస్థకు చేరడం వంటి వాటిని గుర్తించారు. ఈ పనుల మరమ్మతుల గురించి కలెక్టర్ ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి


బడిబాటలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం క్రాంతికుమార్

కొడంగల్ రూరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు. బడిబాటలో భాగంగా సోమవారం మండలంలోని హసేన్‌పూర్‌లో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, పుస్తకాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

బడిబాటలో పాల్గొన్న అధికారులు

దోమ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): బడి బయటి పిల్లలను బడుల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో వెంకట్ అన్నారు. సోమవారం మోత్కుర్‌లో ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పాండు, టీచర్లు పాల్గొన్నారు.


మోత్కుర్‌లో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో వెంకట్

వైభవంగా వీరభద్రేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

తాండూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): శ్రీ భావిగి భద్రేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శివుడు కర్ణాటక రాష్ట్రంలో గల శిందగీ వీరభద్రేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి విజయ్ కుమార్ ప్రత్యేక అలంకరణ చేశారు. జాతర సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు శివుడిని దర్శించుకుని విశేష పూజలు చేశారు.